# మూడు కోర్సులకు ఏఐసీటీఈ అనుమతి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హెచ్‌లో మూడు బీటెక్ కోర్సులకు తాజాగా ఏఐసీటీఈ అనుమతి లభించింది. సైబర్ సెక్యూరిటీ, జియో ఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ కోర్సులను గతేడాది ప్రారంభించారు. జియో ఇన్ఫర్మేటిక్స్ కోర్సులో 60 సీట్లను 30కు తగ్గించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి. నరసింహారెడ్డి చెప్పారు.